

జిల్లాలో వేడెక్కుతున్న రాజకీయం!



- స్థానిక సంస్థల షెడ్యూల్ ప్రకటించకముందే ఎన్నికలపై నేతల దృష్టి
- గ్రామ, మండల స్థాయిలో కార్యక్రమాలను చేపడుతున్న నాయకులు
- సర్పంచ్, మండల పరిషత్, జడ్పీపై దృష్టిపెట్టి కార్యక్రమాల నిర్వహణ
- మెజార్టీ సీట్లపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ నేతల నజర్

నిజామాబాద్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ప్రభుత్వం స్థానిక సంస్థలకు షెడ్యూల్ ప్రకటించక ముందే.. రిజర్వేషన్లు ఖరారు చేయక ముందే ప్రధాన పార్టీల నేతలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే నాటికి కీలకమైన స్థానాల్లో పాగా వేసేందుకు ప్రధాన పార్టీల నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామ పంచాయతీ, మండల, జడ్పీ, మున్సిపాలిటీలపై దృష్టి పెట్టి ప్రధాన పార్టీల నేతలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రభుత్వం ఎప్పుడు రిజర్వేషన్లను ప్రకటించినా అధిక సీట్లను పొందే విధంగా ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నారు.

గ్రామ పంచాయతీల్లో 11 నెలలుగా ప్రత్యేక అధికారుల పాలన

స్థానిక సంస్థల పాలక వర్గాల పదవీకాలం ముగిసి పోయి నెలలు గడుస్తోంది. గ్రామ పంచాయతీల సర్పంచుల పదవీకాలం ఫిబ్రవరి నెలలో ముగిసింది. పంచాయతీల్లో 11నెలలుగా ప్రత్యేక అధికారులు పాలన కొనసాగుతోంది. మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌ల పదవీకాలం ముగిసి ఆరు నెలలు గడుస్తోంది. వీటికి కూడా ప్రత్యేక అధికారులే ఇన్‌చార్జిలుగా ఉన్నారు. జనవరి చివరి వారంలో మున్సిపాలిటీలు, నగర కార్పొరేషన్ల పాలకవర్గాల పదవీకాలం ముగియనుంది. ప్రభుత్వం గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌ల పదవీకాలం పూర్తయినా.. ఇప్పటి వరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేదు. బీసీ రిజర్వేషన్ ప్రకటించిన తర్వాత నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. ఓటరులిస్ట్ తయారు చేయడంతో పాటు ఎన్నికలకు కావాల్సిన బ్యాలెట్ బాక్సులను సమకూర్చారు. బ్యాలెట్‌ల ప్రింటింగ్ కూడా చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన పూర్తి కాగానే రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకొని ఈ ఎన్నికలను నిర్వహించేందుకు సిద్ధమవుతోంది.

పోటాపోటీగా కార్యక్రమాలు

జిల్లాలోని అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు పోటా పోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల కోసం సన్నద్ధమవుతున్నారు. కొంత కాలంగా స్తబ్దంగా ఉన్న బీఆర్ఎస్ నేతలు కూడా ఈ ఎన్నికలపై దృష్టి పెట్టారు. బీజేపీ నేతలు కూడా సభ్యత్వంపై దృష్టిపెట్టి పూర్తి చేశారు. ఈ ఎన్నికల కోసం గ్రామస్థాయి నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామ, మండల స్థాయిలో సభ్యత్వం పూర్తి చేయడంతో పాటు కమిటీలను వేసేందుకు సిద్ధమవుతున్నారు. గత ఎన్నికలకంటే ఎక్కువ సంఖ్యలో సీట్లు సాధించేందుకు అధికార కాంగ్రెస్‌తో పాటు బీజేపీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఉన్న సీట్లను నిలబెట్టుకునేందుకు బీఆర్ఎస్ నేతలు క్యాడర్‌ను

మిగతా 8వ పేజీలో...

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు





• కంఠేశ్వర ఆలయంలో..



• అయ్యప్ప ఆలయంలో..

- జిల్లా వ్యాప్తంగా కిటకిటలాడిన ఆలయాలు
- కొత్త ఏడాదిలో మంచి జరగాలని మొక్కులు

నిజామాబాద్ కల్చరల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లాలోని పలు ఆలయాలు కిటకిటలాడాయి. నూతన సంవత్సరంలో అంతా మంచి జరగాలని ప్రజలు దైవదర్శనం చేసుకున్నారు. దీంతో బుధ వారం జిల్లా వ్యాప్తంగా ఆలయాలు భక్తులతో రద్దీగా మారాయి. జిల్లాలోని నీలకంఠేశ్వర ఆలయం, జెండా బాలాజీ మందిర్, ఉత్తర తిరుపతిక్షేత్రం, భీంగల్ లక్ష్మీనర్సింహస్వామి, జాన్కంపేట్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం, బోధన్ ఏకచక్రేశ్వర ఆలయం, మాధవనగర్ సాయిబాబా ఆలయం, బోధన్ మారుతి హనుమాన్ దేవాలయం, శంభులింగేశ్వర ఆలయం, నర్సింగ్‌పల్లి దేవాలయం, పోచంపాడ్ రామలింగేశ్వరాలయం, రామాలయం, అపురూప వెంకటేశ్వరస్వామి ఆలయం భక్తుల ప్రత్యేక పూజలతో సందడిగా మారాయి. అలాగే కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని ఉదయాన్నే ఇంటి ముందట మహిళలు ముగ్గులతో సందడి చేశారు. వివిధ రంగులతో ముస్తాబు చేశారు. నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ముగ్గులు వేశారు.









• ఇందూరు తిరుమల వెంకటేశ్వర ఆలయం

ఇంటర్వ్యూ

రోడ్డు సేఫ్టీపై అవగాహన కల్పిస్తున్నాం..



- ఆన్‌లైన్‌లోనే లైసెన్సులను జారీ చేస్తున్నాం
- 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో ఆర్టీవో ఉమామహేశ్వర్‌రావు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

నిజామాబాద్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో రోడ్డు సేఫ్టీపై అవగాహన కల్పిస్తున్నాం. విద్యార్థులతో పాటు వాహనదారులందరూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా నిబంధనలు పాటించాలని కోరుతున్నాం. రవాణా శాఖ ఆధ్వర్యంలో వాహనాలను రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు వాహనదారులకు సేవలు అందించే విధంగా శాఖ అధికారులు పనిచేస్తున్నారని నిజామాబాద్ ఆర్టీవో ఉమామహేశ్వర్‌రావు 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ఆంధ్రజ్యోతి ప్రతినిధి: జిల్లాలో రోడ్డు సేఫ్టీపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఆర్టీవో: వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నాం. వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నాం. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ పరిధిలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతూ అవగాహన కల్పిస్తున్నాం. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తున్నాం. నిబంధనలు పాటించే విధంగా కోరుతున్నాం.

ఆంధ్రజ్యోతి: రోడ్డు సేఫ్టీపై ఎప్పటి వరకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు?

ఆర్టీవో: జిల్లాలో ఈ నెలాఖరు వరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాం. జిల్లాలోని అన్ని ఎస్‌వీఐ కార్యాలయాల పరిధిలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తాం. కళాశాలలు, పాఠశాలలు, ప్రత్యేక సంస్థలలో కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నాం. లారీలు, టిప్పర్లు, ఆటోలు, ట్రాక్టర్ డ్రైవర్లకు రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పిస్తాం. శాఖ తరఫున ప్రతినెలా కొన్నిచోట్ల ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నాం. కొత్తగా వాహనాలు నడిపే వారితో పాటు అనుభవం ఉన్న వారికి కూడా రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పిస్తాం.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో వాహనాల రిజిస్ట్రేషన్ ఏ విధంగా కొనసాగుతోంది? కొత్త వాహనాలు తీసుకునే వారు ఎలాంటి నిబంధనలు పాటించాలి?

ఆర్టీవో: వాహనాల రిజిస్ట్రేషన్లు ఆన్‌లైన్‌లోనే చేస్తున్నాం. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించడంతో పాటు వాహనాలను కార్యాలయానికి తెప్పించిన తర్వాతే రిజిస్ట్రేషన్ చేస్తున్నాం. ఆటోమొబైల్ షోరూంల నుంచే నేరుగా కార్యాలయానికి దరఖాస్తు చేస్తున్నారు. వాహన రిజిస్ట్రేషన్‌తో పాటు ఇతర టాక్స్‌లన్నీ షోరూం నుంచే పే చేస్తున్నారు. కార్యాలయంలో పరిశీలించిన మీదట వాహనాలను రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు నెంబర్లను కేటాయిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: డ్రైవింగ్ లైసెన్సుకు దరఖాస్తు చేసిన వారికి ఏ విధంగా అనుమతులు ఇస్తున్నారు?

ఆర్టీవో: రవాణా శాఖ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న కొత్త వారికి మొదట లర్నింగ్ లైసెన్సును జారీ చేస్తున్నాం. ఆ తర్వాత లైసెన్సులను మళ్లీ దరఖాస్తు చేసుకుంటే ఇస్తున్నాం. వీరితో పాటు లైసెన్సు గడువు పూర్తయిన వారికి రెన్యువల్ చేస్తున్నాం. రవాణా శాఖ కార్యాలయంలో ఎక్కడ కూడా డబ్బులు చెల్లింపు లేకుండా మొత్తం ఆన్‌లైన్‌లోనే పేమెంట్ జరుగుతోంది.

ఆంధ్రజ్యోతి: వాహనాలు డ్రైవింగ్ పరిశీలించేందుకు ఆటోమెటిక్ టెస్టింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారా?

ఆర్టీవో: రాష్ట్రంలో మొదట కొన్ని ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. తర్వాత పరిశీలించిన మీదట జిల్లాలో ఏర్పాటు చేయనున్నారు. నిజామాబాద్‌కు సంబంధించి ఇప్పటివరకు ఈ కేంద్రాలు లేవు. ప్రభుత్వం నిర్ణయానికి అనుగుణంగా వీటిని ఏర్పాటు చేయనున్నారు.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రవాణా శాఖ ద్వారా ప్రభుత్వానికి ఎంత మొత్తంలో ఆదాయం వచ్చింది?

ఆర్టీవో: ఈ ఆర్థిక సంవత్సరం ఆరంభం నుంచి డిసెంబరు వరకు రవాణా శాఖకు 146.34 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. జిల్లాలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, సాలూరా కేంద్రాల ద్వారా ఈ ఆదాయం వచ్చింది. దీనిలో క్వార్టర్లీ టాక్స్ 24.36 కోట్లు, లైఫ్‌టాక్స్ 94.27కోట్లు, లైసెన్సు ఫీజు 17.5కోట్లు, సర్వీస్ ఫీజు 4.51 కోట్లు, డిటెక్షన్ ఫీజు 3.69 కోట్లు, గ్రీన్ టాక్స్ 2.43 కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. వాహనదారులు నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని ఆర్టీవో తెలిపారు.



మద్యం అమ్మకాలు ఫుల్

- గతంతో పోలిస్తే నాలుగు రోజుల్లో పది కోట్లకు పైగా అదనపు ఆదాయం
- ఎక్సైజ్ శాఖకు కలిసొచ్చిన న్యూ ఇయర్ వేడుకలు

సుభాష్‌నగర్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కొత్త సంవత్సర వేడుకలకు లిక్కర్ కిక్ ఇచ్చింది. 2025 న్యూ ఇయర్ వేడుకలతో మద్యం అమ్మకాలు జిల్లాలో ఫుల్‌గా జరిగాయి. యువత మొత్తం న్యూ ఇయర్ వేడుకలకు మందు, విందులో మునిగి తేలింది. గతంతో పోలిస్తే నాలుగు రోజుల్లో డబుల్ ఆదాయం వచ్చింది. ఎక్సైజ్ శాఖకు న్యూ ఇయర్ జోష్‌తో ఆదాయం పెరిగింది. డిసెంబరు 31 రాత్రి 12 గంటల వరకు మద్యం అమ్మకాలు కొనసాగించడంతో మద్యం షాపుల వద్ద మందు బాబులు బారులు తీరారు. డిసెంబర్ 28వ తేదీ నుంచి 31 అర్ధరాత్రి వరకు గత సంవత్సరం ఆదాయం కంటే పదికోట్ల కు పైగా ఆదాయం వచ్చింది. 29వ రోజు 9కోట్ల ఆదాయం రాగా, 30వ తేదీన ఏకంగా 18 కోట్లు, 31వ రోజు 17 కోట్ల ఆదాయం సమకూరింది. గత సంవత్సరం 2023లో నాలుగు రోజుల ఆదాయం కంటే 10 నుంచి 12 కోట్ల ఆదాయం అదనంగా ఎక్సైజ్ శాఖకు లభించింది. ఇందులో లిక్కర్ లక్షా 79 కేసులు అమ్ముడు పోగా, బీర్లు 2లక్షల 73వేల కేసులు అమ్ముడు పోయాయి. నెలమొత్తంగా 184 కోట్ల ఆదాయం సమకూరింది. 2023తో పోలిస్తే 10 శాతం అమ్మకాలు తగ్గిన న్యూ ఇయర్ నాలుగు రోజులు మాత్రం 10 శాతం ఆదాయం పెరిగింది. 2023లో ఆదాయం 204 కోట్లు కాగా, ప్రస్తుత డిసెంబరు 2024లో 184 కోట్లు ఆదాయం వచ్చింది. గత సంవత్సరంలో కొత్త దుకాణాలు రావడం ఎన్నికలు కూడా అయిపోయి రిజల్ట్ కోసం వేచి చూస్తున్న తరుణంలో మందు అమ్మకాలు పెరిగాయి. ప్రస్తుతం మద్యం అమ్మకాలు 10శాతం తగ్గాయి. కానీ న్యూ ఇయర్ వేడుకల రోజు మాత్రం గతంతో పోలిస్తే ఆదాయం పెరిగింది.

గ్రంథాలయ ఏర్పాటుకు కాంగ్రెస్ నాయకుల వినతి



గ్రంథాలయ చైర్మన్ రాజారెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఏర్గట్ల, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ప్రజలకు అందుబాటులో గ్రంథాలయ ఏర్పాటు చేయాలని కోరుతూ మండలంలోని కాంగ్రెస్ నాయకులు బుధవారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డిని కలిశారు. అందులో భాగంగా ప్రభుత్వ గ్రంథాలయం ఏర్పాటైతే యువతి యువకులకు, నిరుద్యోగులకు ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. గ్రంథాలయ చైర్మన్ రాజారెడ్డి సానుకూలంగా స్పందించి గ్రంథాలయ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అలాగే మండలంలోని ఖబరస్తాన్‌కు ప్రహరీ నిర్మాణం కోసం నిధులు, ఉర్దూ మీడియం పాఠశాలకు ప్రభుత్వ ఉపాధ్యాయుడిని నియమించి పాఠశాల పున: ప్రారంభించాలని మైనార్టీ సభ్యులు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హుందాన్‌ను కలిసి విన్నవించగా దానికి ఆయన సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివ న్నోల్ల శివకుమార్, రెండ్ల రాజారెడ్డి, బద్ధం లింగారెడ్డి, పన్నాల నర్సారెడ్డి, ఎండి అన్వర్, గఫూర్, మన్నన్, సలీంలు పాల్గొన్నారు.

నిజాయితీని చాటుకున్న పేషెంట్ కేర్ సిబ్బంది



చికిత్స పొందుతున్న రోగికి డబ్బులు అందజేస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,జనవరి1(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్ కేర్‌గా విధులు నిర్వహిస్తున్న తడుపు కుశాంత్ చంద్ర తన నిజాయితీ చాటుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగిని తనిఖీ చేయగా రూ.32వేల నగదు లభించగా చికిత్స అనంతరం రోగి కోలుకున్న అనంతరం అతనికి ఇచ్చేసి తన నిజాయితీని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని రాకాసిపేట్ పసుపు వాగు వద్ద మతిస్థిమితం లేని సాయన్న అనే వ్యక్తి పడి ఉన్నాడు. 108సిబ్బంది ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పేషెంట్ కేర్‌గా విధులు నిర్వహిస్తున్న కుశాంత్ చంద్ర రోగికి చికిత్స అందించే క్రమంలో అతని వద్ద రూ.32వేల లభించాయి. అతను కోలుకున్న తర్వాత నిజాయితీగా సాయన్నకు తిరిగి డబ్బులు ఇచ్చేశాడు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్య బృందం కుశాంత్ చంద్రను, సెక్యూరిటీ గార్డ్ అనిల్‌కుమార్‌ను అభినందించారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి



సాలూరలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సాలూర,జనవరి1(ఆంధ్రజ్యోతి):సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని బోధన్ రూరల్ పోలీసులు అన్నారు.బుధవారం సాలూర మండల కేంద్రంలో గ్రామస్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ నేరాల ఆగడాలు ఎక్కువయ్యాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాన్నారు. అపరిచితులకు ఎటువంటి ఓటీపీలు, బ్యాంకు వివరాలు తెలుపవద్దన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రకటనలను నమ్మవద్దన్నారు. ఎలాంటి బెట్టింగ్ యాప్‌ల జోలికి వెళ్లవద్దని సూచించారు. ఎప్పుడైనా ఆన్‌లైన్ మోసానికి గురైన డబ్బులు కోల్పోయినట్లయితే వెంటనే 1930కు లేదా 100కు ఫిర్యాదు చేయాలన్నారు.

ఖాజాపూర్ గ్రామ పంచాయతీ భవనంలో ఉద్యోగి ఆత్మహత్యా యత్నం



కారోబార్ నాగనాథ్

సాలూర,జనవరి1(ఆంధ్రజ్యోతి): సాలూర మండల కేంద్రంలోని ఖాజాపూర్ గ్రామ పంచాయతీలో కారోబార్‌గా విధులు నిర్వహిస్తున్న నాగనాథ్ బుధవారం ఉదయం గ్రామ పంచాయతీ భవనంలో ప్లాస్టిక్ దారంతో ఉరేసుకుని ఆత్మహత్యకు యత్నించాడు, ఈ క్రమంలో ఆత్మహత్యకు ఉపయోగించిన దారం తెగిపోవడంతో కింద పడగా తల భాగంలో గాయాలై తీవ్ర రక్తస్రావం జరిగింది. గ్రామ పంచాయతీ భవనం నుంచి అరుపులు వినబడడంతో స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గత కొన్ని రోజులుగా వేతనాలు సరైన సమయంలో రాక పంచాయతీ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ ఉద్యోగి ఆత్మహత్యయత్నానికి గల కారణం ఆర్థిక ఇబ్బందులా, కుటుంబ కలహాలా? మరి ఏ ఇతర కారణాలు ఉన్నాయో తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై బోధన్ రూరల్ పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

వృద్ధులను ప్రతీ ఒక్కరు ఆదుకోవాలి

మోస్రా,జనవరి1(ఆంధ్రజ్యోతి): వయస్సు పైబడిన వృద్ధులను ప్రతీ ఒక్కరు ఆదుకోవాలని వారికి కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని కృష్ణ సైకిల్ స్టోర్ యాజమాని కృష్ణ అన్నారు. బుధవారం మోస్రా మండలంలోని చింతకుంట గ్రామంలో గల అనాథ వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు బట్టలు,చీరలు,నిత్యావసర వస్తువులను అందజేశారు.అమెరికాలో అపులెంటు సాఫ్ట్ సీఈవో పవన్‌రాజా పుట్టినరోజు సందర్భంగా అనాథ ఆశ్రమంలో వృద్ధులకు భోజనాన్ని సైతం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులను ప్రతీ ఒక్కరు గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, పట్టణ ప్రముఖులు, ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

గోడ ప్రతుల ఆవిష్కరణ

బోధన్‌రూరల్,జనవరి1(ఆంధ్రజ్యోతి): ఈ నెల 9వ తేదిన జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని అఖిల భారత ఐక్య రైతుకూలీ సంఘం నాయకులు అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలో ధర్నాను విజయవంతం చేయాలని గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాదర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. లేనియెడల కలెక్టరేట్ ఎదుట 9న ధర్నా చేపడుతున్నామన్నారు. ఈ ధర్నాకు కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుట్టి నడ్పి నాగన్న, పడాల శంకర్, సుల్తాన్ సాయిలు, సీతారాం, సురేందర్ సింగ్, పోశెట్టి తదితరులున్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 28 వాహనాల పట్టివేత

బోధన్‌రూరల్,జనవరి1(ఆంధ్రజ్యోతి):నూతన సంవత్సర వేడుకలు బోధన్‌లో ప్రశాంతంగా జరిగాయని పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ డ్రంకెన్‌డ్రైవ్‌లో భాగంగా బుధవారం అర్ధరాత్రి తనిఖీలు చేపట్టగా 28మంది ద్విచక్ర వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపడంతో వాహనాలను అదుపులోకి తీసుకున్నామన్నారు. కొత్త చట్టాలు అమల్లోకి వచ్చాయని, ప్రతిరోజు ప్రధాన కూడళ్లలో డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించబడుతుందన్నారు. కావున వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు.

విషపూరితమైన గింజలు తిని కోళ్లు మృతి



గంగాసరంలో గింజలు తిని చనిపోయిన నాటుకోళ్లు

డొంకేశ్వర్, జనవరి1(ఆంధ్రజ్యోతి): విషపూరితమైన బియ్యం తిని కోళ్లు మృతి చెందిన సంఘటన వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం డొంకేశ్వర్ మండలం గంగాసరం గ్రామానికి చెందిన సాయన్నతో పాటు మరి కొందరు ఇళ్లలో పెంచుకుంటున్న నాటు కోళ్లకు బియ్యంలో గుర్తుతెలియని విషపదార్థం కలిపి కోళ్లకు చల్లడంతో అవి తిని మృతిచెందాయని పెంపకందారులు తెలిపారు. మంగళవారం ఉదయం, సాయంత్రం ఇంటికి వచ్చే సమయంలో కోళ్లు ఏదో మత్తులో ఉన్న ట్టు తూగుతూ ఇంటికి వచ్చాయి. పెంపకందా రులు వాటిని గంప కింద మూ శారు. బుధ వారం ఉదయం లేచి చూడగా ఎక్కడికక్కడే అవి చనిపోయి ఉన్నాయి. మృ తి చెందిన కోళ్లను చూసి పెంపకందారు లు ఆశ్చర్యపో యారు. గ్రామంలో ఉన్న సు మారు 40నుంచి 50కోళ్లు గొల్ల మల్లుకు చెందిన ఒక్క మేక పిల్ల విషపూరితమైన బియ్యపు గింజలు తిని మృతి చెంది ఉంటాయని పెంపకం దారులు భావిస్తు న్నారు. ఇటువంటి ఘటనలు జరగడం గ్రా మంలో మూడోసారి అని ఎవరో గిట్టనివారే ఈ దుశ్చర్యకు పాల్పడి ఉంటారని అనుమాని స్తున్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న వ్యక్తులపైన చట్టపరమైన చర్యలు తీసుకో వాలని వారు కోరుతున్నారు.ఈఘటనపై పోలీ సులకు ఫిర్యాదు చేస్తామని పెంపకందారులు తెలిపారు.

బీమా కోరేగావ్ శౌర్య దివస్ వేడుకలు



ఆర్మూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న వివిధ సంఘాల సభ్యులు

ఆర్మూర్‌టౌన్, జనవరి1(ఆంధ్రజ్యోతి):పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాల, మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం, యశోబుద్ధ ఫౌండేషన్‌తో పాటు వివిధ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం బీమా కోరేగావ్ శౌర్య దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అమరవీరుల స్థూపం వద్ద మహర్ సైనికులకు నివాళులు అర్పించారు. 1818లో జనవరి 1న బీమా కోరేగావ్‌లో 500మంది మహర్ వీరులు, 28వేల మంది పీష్వా బ్రాహ్మణ సైన్యంతో బీమా నది వద్ద భీకర యుద్ధం చేసి విజయం సాధించారని, బ్రాహ్మణ పీష్వాలపై మహర్ పోరాట యోధుల యుద్ధ విజయానికి చిహ్నమే బీమా కోరేగావ్ శౌర్యదివస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొక్కెర భూమన్న గుమ్మడి చంద్రయ్య, కోల వెంకటేష్, అర్గుల్ సురేష్, ఇత్వార్‌పేట్ లింగన్న, జంగం అశోక్, కొంతం మురళి, పింజ భూమేశ్వర్, ఎం.రాజన్న, అమృత్‌రావు,ప్రభాకర్, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్:మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం బీమా కోరేగావ్ శౌర్య దివస్ వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీమా కోరేగావ్ శౌర్య చిత్రపటానికి పూలమాలలు వేసి జోహర్లు అర్పించారు. ఏవైఎస్ అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ బీమా కోరేగావ్ శౌర్య అమరుడై నేటికి 207ఏళ్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్, బాబురావు, క్రాంతి, ప్రవీన్, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్: 207వ బీమా కోరేగావ్ శౌర్య దివస్‌ను పురస్కరించుకొని బుధవారం భీమ్‌గల్ పట్టణంలో బడాభీమ్‌గల్‌చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద మహర్ రెజిమెంట్ పోరాట యోధులకు మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బట్టు అనిల్; బీమ రవీందర్, మేకల శ్రీనివాస్, డీఎస్.రవి, దయప్రవీన్, మొండి దినేష్, రాహుల్, బట్టు సునీల్, సురేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సిద్ధులగుట్టపై నూతన సంవత్సర ప్రత్యేక పూజలు



సిద్ధులగుట్టపై శివాలయంలో దర్శనానికి బారులుతీరిన భక్తులు

పెర్కిట్,జనవరి1(ఆంధ్రజ్యోతి):ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో భక్తులు సిద్దేశ్వరునికి బిల్వపత్రాలు, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో గుట్టపై ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన షెడ్డుతో నిర్మించిన ఉత్తరద్వారం ద్వారా భక్తులు ఆలయానికి చేరుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి.సుమన్, పీసీ.గంగారెడ్డి, బోండ్ల ఆనంద్, కోడిగెల మల్లయ్య, చరణ్‌రెడ్డి, సిద్ధులగుట్ట అస్థాన పండితుడు కుమార్‌శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: మండలంలో నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.మంగళవారం అర్ధరాత్రి పాతసంవత్సరం 2024కి వీడ్కోలు పలుకుతూ..నూతన సంవత్సరం 2025కి ఘనంగా స్వాగతం పలికారు.ఈసందర్భంగా అర్ధరాత్రి 12గంటల ప్రాంతంలో యువకులు ఉత్సాహంగా గడుపుతూ..తమతమ ఇళ్లలో కుంటుబసభ్యులు స్నేహితులతో కలిసి కేక్‌కట్‌చేసి పంపిణీ చేస్తూ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నూతనసంవత్సర వేడుకల్లో భాగంగా యువకులు ఉత్సహంగా గంతులు వేస్తూ ఆడిపాడారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ఎవరిని ఇబ్బందలకు గురిచేసినా కేసులు తప్పవని స్థానిక పోలీసులు హెచ్చరికలు చేయడంతో పాటు అర్ధరాత్రివరకు కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు మండల వ్యాప్తంగా పెట్రోలింగ్ నిర్వహించడంతో ఎవరికివారు తమతమ స్థావరాల్లోనే నూతన సంవత్స వేడుకలను జరుపుకున్నారు.కాగా బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా భక్తులతో ఆల యాలు కిటకిటలాడాయి. దైవదర్శనార్థం భక్తులు ఉదయం నుండే ఆల యాల వద్ద బారులుతీరి దర్శనాలు చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈఏడాది తమకు సుఖసంతోషాలు ప్రసాదించాలని కోరుకుంటు మొక్కు లు చెల్లించుకున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



జక్రాన్‌పల్లి చర్చిలో నూతన సంవత్సర వేడుకలను జరుపుకుంటున్న క్రిస్టియన్ సోదరులు

కోటగిరి,జనవరి1(ఆంధ్రజ్యోతి):కోటగిరి, పోతంగల్ మండలాల్లో బుధవారం ఆంగ్ల నూతన సంవత్స వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి 12గంటలకు గ్రామాలలోని ప్రధాన కూడళ్లలో కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. విందు, వినోదాలతో సంబరాలు అంబరాన్నంటాయి. బాణాసంచాలు కాలుస్తూ సంబరాలు నిర్వహించారు.నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, యువకులు ఘనంగా జరుపుకున్నారు. మంగళ వారం రాత్రి 2024కు వీడ్కోలు పలికి 2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలి కారు. అనంతరం అర్ధరాత్రి అన్ని గ్రామాల్లో టపాకాయలు కాల్చి సంబరాలు జరు పుకున్నారు. బుధవారం మండలంలోని అన్ని గ్రామాల్లో చర్చీల్లో నూతన సం వత్సర వేడుకలను క్రిస్టియన్ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. జక్రాన్‌పల్లి చర్చిలో జరిగిన వేడుకల్లో ప్రజాప్రతినిదులు, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు భోజన్న, మాజీసర్పంచ్ బాలకిషన్, మండల కోఆప్షన్‌సభ్యుడు అక్బర్‌ఖాన్,కాట్‌పల్లి నర్సారెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ జితేందర్‌నాయక్, క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

లింగంపేట: కొత్త ఆశలు, ఆశయాలతో మండల ప్రజలు ఆంగ్ల నూతన ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు. పాత ఆంగ్ల సంవత్సరం మిగిల్చిన తీపి, చేదు జ్ఞాపకాలతో సరికొత్త లక్ష్యాలతో కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టారు. చిన్నా పెద్ద అని తేడా లేకుండా సంబురాల్లో మునిగిపోయారు. మండలంలోని ఆయా పల్లెల్లో యువత కేరింతలు కొట్టారు. 2024కి వీడ్కోలు...2025కి వెల్‌కమ్ చెబుతూ ఆనంద డోలికల్లో తేలిపోయారు. గ్రామ గ్రామాన యువకులు 'హ్యాపీ న్యూ ఇయర్' అంటూ కేకలు వేస్తూ కేక్‌లుకట్ చేసి ఆటపాటలతో ఎంజాయ్ చేశారు.రాత్రంతా మద్యం మత్తులో 2024కు వీడ్కోలు పలుకుతూ ఎంజయ్ చేశారు. ఉదయం ఆలయాల్లోకి వెళ్లి 2025సంవత్సరం బాగుండాలని భక్తితో దేవతలను వేడుకున్నారు.వాట్సప్‌లలో శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

బ్రాహ్మణపల్లిలో అంత్యక్రియలకు అవస్థలు



పాడెను మోసుకెళ్తుతున్న గ్రామస్థులు

ఎడపల్లి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ఆగ్రామంలో అనుకోకుండా ఓవ్యక్తి మృతి చెందగా అతని అంత్యక్రియలకు వెళ్లేదారిలో కొనసాగుతున్న రోడ్డు వంతెన పనులు అసంపూర్తిగా కావడంతో అవస్థలు తప్పలేదు. దీంతో గ్రామస్థులు, మృతుని కుటుంబ సభ్యులు ఆ రోడ్డుపై వంతెన పనుల నిర్వహణ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళితే ఎడపల్లి మండలంలోని బ్రాహ్మణ్‌పల్లి గ్రామంలో బ్రాహ్మణపల్లి గ్రామం నుంచి జైతాపూర్ గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న పాత వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి గుత్తేదారుకు పనులను అప్పగించారు. సదరు గుత్తేదారు వంతెన పనులను చేపడుతున్న క్రమంలో నాసిరకంగా చేపడుతున్నాడని, పనులు సక్రమంగా చేయడం లేదంటూ గ్రామస్థులు సదరు గుత్తేదారుడిని నిలదీయగా వంతెన పనులను మధ్యలోనే నిలిపివేశాడు. మంగళవారం రాత్రి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి చనిపోగా బుధవారం అతని అంత్యక్రియలు చేశారు. వంతెనకు ఆవల ఉన్న వైకుంఠధామం వెళ్లి అంత్యక్రియలు నిర్వహించాల్సి ఉంది. రోడ్డు నుపూర్తిగా తవ్వి వంతెన పనులు అసంపూర్తిగా ఉండడంతో అవతలివైపుకు మనిషి వెళ్ళడానికే ఇబ్బందిగా ఉన్న దారి వెంబడి చనిపోయిన వ్యక్తిని పాడెలో తీసుకు వెళ్ళడానికి గ్రామస్థులు చాలా ఇబ్బం ది పడ్డారు. సదరు గుత్తేదారు, అధికారులపై గ్రామస్థులు అగ్ర హం వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా అధికారులు స్పందించి వం తెన పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు

ఎడపల్లి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి అన్నా రు. బుధవారం ఓ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డిసెంబరు 31వ తేదీ రాత్రి మద్యం తాగి వాహనాలను నడిపిన వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, అలా మద్యం తాగి వాహనాలు నడిపిన 8మందిపై కేసులు నమోదు చేశామని, వారిని కోర్టులో హాజరు పరుస్తామని ఎస్సై తెలిపారు.

విగ్రహ దాతకు ఘన సన్మానం

ఎడపల్లి,జనవరి 1(ఆంధ్రజ్యోతి):తెలంగాణ అమరవీరుడు పోలీస్ కిష్టయ్య విగ్రహ ఏర్పాటుకు విరాళం అందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల విజయ్‌కుమార్‌గౌడ్‌ను ఎడపల్లి మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ఒడ్డెన్న మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుడు పోలీస్ కిష్టయ్య విగ్రహాన్ని మండలంలోని జానకంపేట గ్రామంలోని జానకంపేట-అలీసాగర్ చౌరస్తాలో విగ్రహం ఏర్పాటు చేయాలని కోరగా విగ్రహ ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తానని ముందుకు రావడంతో అయనను సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల సభ్యులు జనార్ధన్, సున్నపు అశోక్, ఆంజనేయులు,శ్రీనివాస్, అబ్బన్న, లింగం ఉన్నారు.

బాల్కొండలో అయ్యప్ప సామూహిక పడిపూజ

ముప్కాల్,జనవరి1(ఆంధ్రజ్యోతి):బాల్కొండ మండలకేంద్రంలోనిఅయ్య ప్ప ఆలయ సన్నిదానం ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్ప సామూహిక మహా పడిపూజ నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ గానకోకిల రమణ గురుస్వామి నేతృత్వంలో అయ్యప్ప శరణుగోషతో పరిసరాలు మారు మ్రోగాయి. గణపతి, సుబ్రహ్మణం, అయ్యప్పస్వామి విగ్రహాలకు పంచామృ తాలతో అభిషేకం, మెట్లపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రమణగురు స్వామి మాట్లాడుతూ మానవ జన్మమెత్తి ధర్మం తప్పరాదని, మానవజన్మ ఉన్నతమైనదని అన్నారు.ఆయన గానంతో భక్తులను మంత్రముగ్ధుల్ని చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదానంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మోదీ రైతుల, పేదల పక్షపాతి

ఆర్మూర్‌రూరల్, జనవరి1(ఆంధ్రజ్యోతి):ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రైతుల, పేదల పక్షపాతి అని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్ అన్నారు. బుధవారం మండలంలోని ఇస్సాపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సహాయాన్ని రూ.6వేల నుంచి రూ.10వేల వరకు పెంచడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ రైతుల, పేదప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేశంలో నివాసిస్తున్న నిరుపేదలకు రెండు కోట్ల ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కంకణం కట్టుకున్నారని, పల్లెల అభి వృద్ధితో పాటు నిరుపేదలకు ఉచిత బియ్యం అందించడంలో మోదీ నాయ కత్వంలోని బీజేపీలో సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బండి శ్రీహరి, డీసీ.ముత్తెన్న, శెట్‌పల్లి ముత్తెన్న, సందుల ముత్తెన్న, కె.ముత్తెన్న, కోడె నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

నవీపేటలో ఇసుక టిప్పర్ పట్టివేత



టిప్పర్‌ను పట్టుకున్న పోలీసులు

నవీపేట,జనవరి1(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలో మంగళవారం రాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై వినయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో టిప్పర్ ఇసుకను తరలిస్తుండగా దానిని ఆపి సంబంధిత పత్రాలు అడుగగా ఇసుకకు సంబంధించి ఎటువంటి చూపలేదన్నారు. విచారించగా రెంజల్ మండలం బోర్గాం గ్రామానికి చెందిన వ్యక్తికి సంబంధించిందని తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకుని వెంటనే పోలీస్ స్టేషన్‌కు తరలించామన్నారు. తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు తెలియపర్చడం జరిగిందని ఎస్సై తెలిపారు.

వేల్పూర్ వాసి అర్వింద్‌గౌడ్‌కు డాక్టరేట్



అర్వింద్‌గౌడ్

వేల్పూర్,జనవరి1(ఆంధ్రజ్యోతి):వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన బొంబోతుల అర్వింద్‌గౌడ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్ పొందారని ప్రముఖ కవి, భారత రచయిత సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి రామన్నపేట్ చరిత్ర గ్రంథ రచయిత కంకణాల రాజేశ్వర్ తెలిపారు.అర్వింద్‌గౌడ్ వృత్తిరీత్యా జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో సైంటిస్ట్ (శాస్త్రవేత్త)గా ఏడేళ్ల నుంచి భారత ప్రభుత్వానికి సేవలందిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పెట్రోలోజీ, జియో కెమెస్ట్రీ అండ్ అసోసియేట్ మినరలైజేషన్ ఇన్ గ్రానిటాయిడ్స్ ఆఫ్ పీజీసీ ఇన్ అండ్ అరౌండ్‌మాల్ ఏరియా ఆఫ్ ఇస్ట్రన్ దార్వారు కటింగ్ సౌత్ ఇండియా అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. ఈగ్రంథాయానికి ఉస్మానియా డాక్టరేట్ పట్టా ప్రకటించింది. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ జి.ప్రభాకర్, జియాలజీ విభాగానికి చెందిన శాఖాధిపతి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇన్‌చార్జీ ప్రొఫెసర్ పాండు రంగారెడ్డి పర్యవేక్షకుడిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శీను బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్, ప్రొఫెసర్‌ల బృందం సహోపాధ్యాయులు అర్వింద్‌గౌడ్‌ను అభినందించారు. తాను డాక్టరేట్ సాధించడం సైంటిస్టుగా రాణించడం ఇంతటి ఉన్నత స్థితిలో ఉండడానికి తమ అన్నయ్య రవీందర్‌గౌడ్, కుటుంబసభ్యుల సంపూర్ణ ప్రోత్సాహం, సహయ సహకారాలతోనే సైంటిస్టు హోదాలోనే కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో భారత ప్రభుత్వంలో సైంటిస్టుగా సేవలందించడం గర్వకారణంగా ఉందని అర్వింద్‌గౌడ్ పేర్కొన్నారు.

రైతులను ముంచుతున్న తీర్మానాన్ని రద్దు చేయాలి

ఆర్మూర్‌టౌన్,జనవరి1(ఆంధ్రజ్యోతి):వ్యవసాయ మార్కెట్ ఖరీదార్లు కమిషన్ దార్లు సిండికేట్‌గా అవతరం ఎత్తి పసుపు రైతులను నిండముంచుతున్న తీర్మాణాన్ని రద్దు చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి బి.దేవరాంలు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని కుమార్‌నారాయణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పసుపుబోర్డు సాధన ఉద్యమం నాలుగు దశబ్దా కాలంలో కొనసాగుతుందని, ఒకరిని ఓడించి ఒకరిని గెలిపించిన చరిత్ర పసుపు రైతులది అని సిండికేట్‌తో పసుపు ధరను తగ్గించి రైతులను నిండ ముంచుతున్నా రని అధికారులు గాని, అధికార పార్టీ గాని స్పందించిన పాపన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా కమిషన్‌దారులు రైతుకు ఎక్కువ ధర ఇస్తే జరిమానా విధిస్తామని డిసెంబరు 19న తీర్మాణం చేశారని, రాచరిక పద్దతి కొనసాగుతుందని అసోసియేషన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 9న రైతులు, కూలీల అశేష ప్రజానీక సమస్యల పరిష్కారానికి డి మాండ్ రోజును జయప్రదం చేయా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు బి.కిషన్, ఆకుల గంగారాం, ఇస్తారి రమేష్, డి.గంగాధర్, సాయిలు, శేఖర్, బి.గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

నవీపేట,జనవరి1(ఆంధ్రజ్యోతి): మండలంలోని గాంధీనగర్ గ్రామం వద్ద పడిపోయిన వ్యక్తిని ఆటోలో చికిత్స నిమిత్తం నిజామాబాద్ ఆసుపత్రికి తరలిస్తుండగా ఆటో అజాగ్రత్తగా నడపడంతో కమ్మరి కాంతారావు(49) అనే వ్యక్తి ఆటోలో నుండి పడగా చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ గత నెల 31వ తేదిన మృతి చెందినట్లు ఎస్‌ఐ వినయ్ కుమార్ తెలిపారు. ఆటో డ్రైవర్ అజాగ్రత్తగా నడపడం వల్ల కమ్మరి కాంతారావు మృతికి కారణమైనట్లు కుటుంబ సభ్యులు సంతోష్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



షబ్బీర్‌అలీకి, ఎంపీకి భిక్కనూరు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

భిక్కనూరు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలకేంద్రంతో పాటుగా మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం అర్ధరాత్రి, బుధవారం మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెల్పుకుంటూ పెద్దఎత్తున బాణాసంచాలు కాల్చుతూ సౌండ్స్ మధ్య యువతీయువకులు నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు. ఉదయం నుండే మండలంలోని సిద్ధరామేశ్వర ఆలయంతో పాటుగా ఆయాఆలయాలు, గ్రామాల్లోని చర్చిలు కిక్కిరిపోయాయి. కాగా మండలకాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ, ఎంపీ సురేష్ షెట్కార్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు భీంరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, పీసీసీ కారదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, అంకం రాజు, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

సదాశివనగర్,జనవరి 1(ఆంధ్రజ్యోతి): సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి సహకార సంఘం 2025 సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎనలేని సేవలందిస్తున్న చైర్మన్ సదాశజవరెడ్డి నూతన సంవత్సనంలో కార్యవర్గంతో కలిసి మరిన్ని మంచి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల మనుసులో నిలిచిపోయి మంచి నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ ఇర్షాదుద్దిన్, విండో వైస్‌చైర్మన్ పశుపతి, డైరెక్టర్లు లక్ష్మాగౌడ్, బత్తుల రాములు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరు ఎస్సైగా ఆంజనేయులు



భిక్కనూరు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు ఎస్సైగా ఆంజనేయులు బుధవారం బాధ్యతల స్వీకరించారు. ఇదివరకు ఎస్సైగా పనిచేసిన సాయికుమార్ మృతి చెందగా ఆయన స్థానంలో దోమకొండలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆంజనేయులు బదిలీపై వచ్చారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ భిక్కనూరు ప్రజలు తమతో సహకరించాలని కోరారు. కాగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులకు భిక్కనూరు సీఐ సంపత్‌కుమార్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ఫటా..ఫట్...

అత్యవసర పనులు చేపడుతున్నాం

'ఆంధ్రజ్యోతి'తో ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు



ఆంధ్రజ్యోతి: మున్సిపల్ పరిధిలో అనుమతి లేకుండా అక్రమ కట్టడాలపై చర్యలేమిటీ?

కమిషనర్: అనుమతి లేని నిర్మాణాలకు నోటీసులు ఇచ్చి పలు భవనాలను సీజ్ చేసి ఎన్‌ఫోర్స్ టీంకు నివేదించాం.

ఆంధ్రజ్యోతి: మున్సిపల్‌లో అభివృద్ధి పనులు జరగడంలేదు?

కమిషనర్: అత్యవసర పనులను జనరల్ నిధుల నుంచి చేపడుతున్నాం. ప్రభుత్వం ద్వారా రావాల్సిన టీయూఎఫ్ఐడీసీ, ఎస్ జీఎఫ్ సీడీపీ నిధులు రాగానే డ్రైనేజీ, రోడ్ల పనులను చేపడతాం.

ఆంధ్రజ్యోతి: మున్సిపల్‌లో సిబ్బంది కొరత తీరేదెప్పుడు?

కమిషనర్: ఐదు నెలలుగా మున్సిపల్‌లో డీఈ, ఏఈల నియామకం జరగలేదు. వాటితో పాటు టీపీవోల కొరత ఉన్న మాట వాస్తవమే. ఉన్నతాధికారులకు నివేదించాం. త్వరలోనే సిబ్బంది కొరత తీరుతుంది.

ఆంధ్రజ్యోతి: సానిటేషన్ పనులు సక్రమంగా జరగడం లేదు?

కమిషనర్: విస్తీర్ణానికి అనుగుణంగా సిబ్బంది లేరు. ఉన్న మున్సిపల్ సిబ్బందితో సానిటేషన్ పనులను చేపడుతున్నాం. కొంతమేర సానిటేషన్ సమస్య ఉంది.

ఆంధ్రజ్యోతి: రోడ్లపై ఏర్పాటు చేసిన దుకాణాలతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది?

కమిషనర్: ఇటీవల కొంత మేర రోడ్లపై ఏర్పాటు చేసుకున్న దుకాణాలను తొలగించాం. పోలీస్‌సిబ్బంది సహకారంతో పూర్తిగా రోడ్లపై దుకాణాలను తొలగించి ట్రాఫిక్‌ను పరిష్కరిస్తాం.

● (ఆంధ్రజ్యోతి, ఆర్మూర్ టౌన్)

ఇంటి నెంబర్ కేటాయింపులో జాప్యమెందుకో!?

- **కోటగిరి ఉమ్మడి మండలంలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం**
- **నాలుగైదేళ్లుగా పంచాయతీ ఆదాయానికి గండి**

కోటగిరి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు కొత్తగా నిర్మించిన ఇళ్లకు ఇంటి నెంబర్ కేటాయింపులో గత నాలుగైదేళ్లుగా జాప్యం జరుగుతుంది. కోటగిరి ఉమ్మడి మండలంలో కొత్తగా నిర్మించుకున్న ఇళ్లకు ఇంటి నెంబర్ కేటాయించడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. దీనికి తోడు అధికారుల సమన్వయ లోపంతో మరి కొందరికి సొంతింటి కల కలగానే మిలిగిపోతుంది. అధికారుల నిర్లక్ష్యంతో గ్రామ పంచాయతీలకు వచ్చే ఆదాయానికి గండి పడుతుంది. మరి కొన్ని పంచాయతీల్లో అడ్డగోలు అనుమతులతో ఇంటి నెంబర్ కేటాయింపుకు అలస్యం జరుగుతుందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత నాలుగైదు ఏళ్ల నుంచి నిర్మించిన ఇళ్లకు ఇంటి నెంబర్ కేటాయించకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనంగా మారింది. ఆన్‌లైన్ సాకుతో ఇంటి నెంబర్ కేటాయింపులు అధికారులు మరిచిపోయ్యారన్న విమర్శలు నెలకొన్నాయి. కొన్ని చోట్ల అనుమతి లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టడంతో ఇంటి నెంబర్ల కేటాయింపులో గందరగోళానికి సైతం కారణమవుతోంది. ఇంటి నిర్మాణం పేరిట అనుమతులు తీసుకుని కొందరు కమర్షియల్ కాంప్లెక్స్‌లు కట్టుకోవడం కోసమెరుపు. ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో ఉమ్మడి మండలంలో ఇళ్ల నిర్మాణంపై దృష్టి సారిస్తే మరిన్ని ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చే ఆస్కారం ఉంది.



బీసీ కాలనీలో ఇంటి నెంబర్ కేటాయించని ఇళ్లు

● పంచాయతీల ఆదాయానికి గండి

ఇంటి నిర్మాణం పూర్తయిన సరైన సమయంలో ఇంటి నెంబర్లు కేటాయించకపోవడంతో గ్రామ పంచాయతీలకు రావాల్సిన ఆదాయానికి గండి పడుతుంది. కోటగిరి ఉమ్మడి మండలంలో 28గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో కోటగిరి, పొతంగల్, ఎత్తొండ, మేజర్ పంచాయతీలు. ఆయా గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ పథకం కింద పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం చేపట్టారు. మరి కొందరు సొంతంగా ఇళ్లను నిర్మించుకున్నారు. కొత్తగా నిర్మించుకున్న ఇళ్ల నుంచి ఇప్పటి వరకు ఇంటి పన్ను వసూలు చేయడం లేదు. కొత్తగా నిర్మించిన ఇళ్ల వద్ద కనీస వసతులు సైతం ఏర్పాటు చేయలేని పరిస్థితి తలెత్తింది. కొత్తగా నిర్మించిన ఇళ్లకు ఇంటి నెంబర్ కేటాయించినట్లయితే ఇంటి పన్నుతో సహ ఇతర పన్నులు సైతం వసూలు చేసే అవకాశం ఉండేది. కేవలం అధికారుల నిర్లక్ష్యం వల్లే గ్రామ పంచాయతీ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. ఉన్నతాధికారులు స్పందించి నూతనంగా నిర్మించిన ఇళ్లకు ఇంటి నెంబర్లు కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు.

● ప్రస్తుత ప్రభుత్వంలోనైనా లక్ష్యం నెరవేరేనా?

గతప్రభుత్వ హయంలో ఉమ్మడి మండలంలో వేలాదికి పైగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టారు. కొన్ని గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు ఇంటి నెంబర్లు కేటాయించిన కోటగిరి, పొతంగల్, ఎత్తొండ గ్రామాలలో ఇళ్లకు నెంబర్లు కేటాయించలేదు. ఇళ్లకు నెంబర్లు కేటాయించిన పంచాయతీ అధికారుల చుట్టు తిరిగిన ఫలితం లేకుండా పోయింది. కొందరు ప్రభుత్వ స్థలాల్లో, సొంత జాగాల్లో ఇళ్లను నిర్మించుకున్నారు. ప్రభుత్వ స్థలాల్లో నిర్మించిన ఇళ్లకు పట్టా లేదన్న సాకుతో అధికారులు ఇళ్ల నెంబర్లను కేటాయించలేని పరిస్థితి తలెత్తింది. కొత్తగా వెలిసిన కాలనీలో సైతం ఇంటి నెంబర్లు ఇవ్వకపోగా మౌలిక వసతులు కల్పించకపోవడంతో ప్రజలు



కోటగిరి జరీనా కాలనీలో నిర్మించిన ఇళ్లు

తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం వంటి సౌకర్యాలు నేటికి కల్పించలేదు. ఇంటికి విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలన్న ఇళ్లకు నెంబర్లు లేకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోటగిరి మండ లకేంద్రంలోని బీసీ కాలనీ సమీపంలో ఈ పరిస్థితి తీవ్రంగా ఉంది. ఈ కాలనీలో 20కి పైగా ఇళ్లను లబ్ధిదారులు నిర్మించుకున్నారు. ఒక్క ఇంటికి సైతం ఇంటి నెంబర్ కేటాయించలేదు. దీంతో కాలనీ వాసులు చీకట్లోనే ఉండాల్సిన పరిస్థితి తలెత్తింది. కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న ఇప్పటి వరకు సమస్యలు పరిష్కారం కాకపోవడంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉంది.

సీఎం రేవంత్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పోచారం



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ సలహాదారు పోచారం, ఎంపీ సురేష్ షెట్కార్, భాస్కర్‌రెడ్డి

బాన్సువాడ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బుధవారం జూబ్లిహిల్స్‌లోని నివాసంలో ఆంగ్ల నూతన సంవత్సర 2025 సందర్భంగా ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ షెట్కార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కిటకిటలాడిన లక్ష్మీనరసింహస్వామి ఆలయం



చుక్కాపూర్ లక్ష్మీనరసింహ ఆలయం

మాచారెడ్డి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చుక్కపూర్‌లో వెలిసిన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం బుధవారం కిటకిటలాడింది. నూతన సంవత్సరం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. వాహనపూజలు, ఓడిబియ్యా లు, ముక్కుపడకలు చెల్లించారు. నూతన సంవత్సరంలో కరువు కాటకాలు ఉండకూడదని మొక్కుకున్నారు.

మాల్తుమ్మెద వ్యవసాయ పాలిటెక్నిక్ తరలించే యత్నం

- **సెకండ్ ఇయర్ విద్యార్థులను తోర్నాల కళాశాలకు తరలించిన వైనం**
- **జనవరి రెండో వారంలో ఫస్టియర్ విద్యార్థుల తరలింపు**
- **ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే విద్యార్థుల తరలింపు**

నాగిరెడ్డిపేట, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మాల్తుమ్మెద ప్రభుత్వ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ఇక్కడి నుంచి ఎత్తేసేందుకు యత్నం జరుగుతోంది. ఈ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్న కారణంగా దీనిని ఇక్కడి నుంచి పూర్తిగా తొలగించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ కళాశాలలో చదువుతున్న విద్యార్థులను ఇతర జిల్లాల కళాశాలలకు తరలిస్తుండడం చూస్తే ఇక్కడి కళాశాలను పూర్తిగా ఎత్తేసే ప్రయత్నం కొనసాగుతున్నట్లు అర్థమవుతోంది. దీనిలో భాగంగానే ఇటీవల మాల్తుమ్మెద వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న ద్వితీయ సంవత్సరం విద్యార్థులను సిద్దిపేట జిల్లా తోర్నాల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలకు అధికారులు తరలించారు. ఇక ఈ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులను సైతం జనవరి మొదటి వారంలో సెమిస్టార్ పరీక్షల ఉన్నందున పరీక్షల అనంతరం జనవరి రెండో వారంలో విద్యార్థులను తోర్నాల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలకు తరలించేందుకు సంబంధిత ఉన్నతాధికారులు సిద్ధమయ్యారు. దీంతో త్వరలోనే మాల్తుమ్మెద ప్రభుత్వ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల మూతపడే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ కళాశాలలో ఫస్టియర్‌లో 20 సీట్లకు గాను 12 మంది విద్యార్థులు, సెకండ్ ఇయర్‌లో 20 సీట్లకు గాను 13 మంది విద్యార్థులున్నారు. ఈ కళాశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నదన్న కారణంగా ఉన్నతాధికారులు ఈ కళాశాల విద్యార్థులను ఇతర కళాశాలలో సర్దుబాటు చేసేందుకు చర్యలు తీసుకోంటున్నారు. ఇప్పటికే సెకండ్ ఇయర్ విద్యార్థులను తోర్నాల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలకు తరలించేశారు.



మాల్తుమ్మెద ప్రభుత్వ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల భవనం



ఫస్టియర్ విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న దృశ్యం

● బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు

గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతికి విద్యార్థుల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం 2017లో మాల్తుమ్మెదలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేసింది. మాల్తుమ్మెద ప్రభుత్వ విత్తన క్షేత్రానికి చెందిన సుమారు 25 ఎకరాల స్థలాన్ని ఈ కళాశాలకు కేటాయించింది. ప్రశాంత వాతవరణంలో ఉన్న ఈ స్థలంలో కోట్లది రూపాయలు వెచ్చించి అన్ని హంగులతో కూడిన కళాశాలకు అధునాతన భవనాన్ని నిర్మించింది. కళాశాల ప్రారంభ సమయంలో 30 సీట్లతో ఈ కళాశాలను ప్రారంభించారు. ఆ తరువాత రా ను రాను విద్యార్థుల సీట్ల సంఖ్యను 20కి తగ్గించారు. ప్రస్తుతం ఈ కళాశాలలో ఫస్టియర్‌లో 12 మంది, సెకండ్ ఇయర్‌లో 13 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. ఈ కళాశాలలో అడ్మీషన్లు తీసుకునేందుకు విద్యార్థులు ఆసక్తి చూపక పోవడంతో సీట్ల సంఖ్య పూర్తిగా భర్తి కావడం లేదు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువ గా ఉందన్న కారణంగా సంబంధిత ఉన్నతాధికారులు ఇక్కడి విద్యార్థులను ఇతర జిల్లాల కళాశాలలకు తరలించేస్తున్నారు. ఈ కళాశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గముఖం పట్టిందన్న కారణంగా ఈ కళాశాల విద్యార్థుల ను ఇతర చోటికి తరలించడం అన్యాయమని స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యార్థుల సంఖ్య పెంచేందుకు చర్యలు చేపట్టాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టకుండా విద్యార్థులను ఇతర కళాశాలకు తరలిస్తుండటం పట్ల పలువురు విమర్శిస్తున్నారు.

● కళాశాలను ఇక్కడే కొనసాగించాలి ..



మాల్తుమ్మెద కళాశాలలో బోధన చాలా బాగుంది. జనవరి మొదటి వారంలో సెమిస్టర్ పరీక్షలు ఉన్నాయి. పరీక్షలు పూర్తయ్యాక మిమ్మల్ని వేరే కళాశాలకు పంపి స్తాం అంటున్నారు. సెకండియర్ విద్యార్థులకు ఇప్పటికే ఇక్కడి నుంచి తోర్నాల కళాశాలకు పంపించారు. కళా శాలను ఇక్కడే కొనసాగించాలి.

- దేవర శివకుమార్, ఫస్టియర్ విద్యార్థి, మాల్తుమ్మెద

● మమ్మల్ని వేరే కళాశాలకు పంపిస్తామంటున్నారు ..



ఈ మాల్తుమ్మెద వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యా లు బాగున్నాయి. కాలేజీలో విద్యార్థులు తక్కువ ఉన్నారని మమ్మల్ని వేరే కళాశాలకు పంపిస్తామని అధ్యాపకులు అంటున్నారు. సెమిస్టార్ పరీక్షలు అయ్యాక జనవరి రెండో వారంలో మమ్మల్ని వేరే కళాశాలకు పంపించనున్నారు. సెకండ్ ఇయర్ విద్యార్థులకు తోర్నాల కళాశాలకు పంపించారు. మరింత మంది టీచింగ్ స్టాఫ్‌ను ఏర్పాటు చేసి ఈ కళాశాలలోనే మాకు బోధన జరిగితే బాగుంటుంది.

- బి.వేణుగౌడ్, ఫస్టియర్ విద్యార్థి, మాల్తుమ్మెద

● ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యార్థుల తరలింపు

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులను ఇతర కళాశాలకు తరలిస్తున్నాం. కళాశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంది. ఫస్టియర్‌లో 20 మందికి గాను 12 మంది, సెకండ్ ఇయర్‌లో 20 మందికి గాను 13 మంది విద్యార్థులు న్నారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటం, విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం సరిగా లేకపోవడం కారణంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సెకండ్ ఇయర్ విద్యార్థులను సిద్దిపేట జిల్లా తోర్నాల కళాశాలకు పంపించాం. సెమిస్టర్ పరీక్షలు అయ్యాక ఫస్టియర్ విద్యార్థులను పంపిస్తాం.

- డాక్టర్ మాధవి లత, ప్రిన్సిపాల్ పాలిటెక్నిక్ కళాశాల, మాల్తుమ్మెద



డొంకేశ్వర్ మండలంలోని మేతకు వెళ్తున్న పశువులు

గేదెలకు మేత కష్టాలు

- **గోదావరి ముంపు ప్రాంతంలో నిలిచిన బ్యాక్ వాటర్**
- **గడ్డి లేక పశువులను అమ్ముకుంటున్న పోషకులు**

డొంకేశ్వర్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ప్రతీ యేటా వర్షాలతో గోదా వరి పరి వాహక ప్రాంతం ఎస్సారెస్పీ ముంపునకు గురైన భూములు నీటితో నిండిపోవడంతో మూగ జీవాలకు గడ్డి దొరకడం లేదు. దీంతో మేతకు వెళ్లిన పశువులు కాలి డొక్కతోనే ఇంటి బాట పడుతుండడంతో రైతులకు వాటి పోషణ ప్రతీ సంవత్సరం తలకు నుంచి భారంగా మారుతుంది. దీంతో కొందరు ఎండిగడ్డిని నిల్వ చేసుకోగా మరి కొందరు పశువుల గ్రాసం భారం కావడంతో తమ పశువులను అమ్ముకుంటున్నారు.



గడ్డిని వెతుక్కుంటున్న గేదెలు

పశు పోషణతో జీవనం..

మండలంలో గాదేపల్లి, నడ్కుడ, మారంపల్లి, అన్నారం, సిర్పూర్, డొంకేశ్వర్ గ్రామాల్లో పలువురు ఆవులు, గేదేలు, మేకలు, గొర్రెలు పెంచుతూ జీవనం సాగిస్తున్నారు. పశువులున్న వారికి సొంతగా భూమి లేకపోవడంతో ఎస్సారెస్పీ ముంపు ప్రాంతాలకు గేదేలను తీసుకువెళ్లి మేత మేపే వారు. కానీ ప్రస్తుతం సదరు ప్రాంతంలో అంత బ్యాక్ వాటర్ నిండడంతో గడ్డి దొరకడంలేదు. మండల వ్యాప్తంగా ఆవులు 500, గేదేలు 5500, గొర్రెలు, మేకలు కలిపి 12 వేలు ఉన్నట్టు పశువైద్యాధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు.

జీవాలకు గడ్డి కరువు..

గోదావరి బ్యాక్‌వాటర్ ఎక్కువగా ఉండడంతో కొందరు రైతులు తమ పశువులను వారి పొలం గట్టుపైనే మేపుతున్నారు. మరి కొందరు పశువులను ఇంటి వద్దనే ఉంచి వాటిని మేపుతున్నారు. కూలీల కొరత కారణంగా వరి పొలాలను కోసేందుకు యంత్రాలని ఎక్కువగా వినియోగిస్తున్నారు. దీంతో ఎక్కువగా గ్రాసం వృథాగా పోతుంది. పశువులు ఉన్న యాజమానులు కొద్దోగొప్పో గ్రాసం నిల్వ ఉంచుకుంటున్నారు. భూములేని వారికి పశువులకు ముంపు ప్రాంతాల్లో పెరిగే గడ్డి తప్పనిసరి ఇప్పుడు పరివాహక ప్రాంతాల్లో బ్యాక్ వాటర్ నిలుస్తుండడంతో జీవాలకు గడ్డి కరువు అవుతుంది. పశువులపై ఉన్న ప్రేమను చంపుకోలేక కొందరు గడ్డి కొని పోషణ చేపడుతున్నారు. గ్రామంలో మిషన్ కోసిన గడ్డిని కట్టలు కట్టి ఇంటికి తెచ్చుకునే సరికి రూ.3వేల నుంచి రూ.3500 వరకు ఖర్చు అవుతుండడంతో పశు పెంపకం దారులు ఇబ్బంది పడుతున్నారు. గడ్డిని కొనే స్థోమత లేని వారు తమ పశువులను అమ్మేసుకుంటున్నారు.

పశు పోషకులను ఆదుకోవాలి..



● జక్కం కిషన్, రైతు, సిర్పూర్

బ్యాక్‌వాటర్ లేకుంటే పశువులకు మేత పుష్కలంగా దొరుకుతుంది. ప్రస్తుతం నీరు నిల్వ ఉండడంతో పశువులకు గడ్డి దొరకడం లేదు. అమ్మేందుకు ధైర్యం రావడం లేదు. ప్రభుత్వం గడ్డి విత్తనాలను పూర్తి రాయితీపై అందించి పోషకులను ఆదుకోవాలి.

వ్యవసాయ పనుల్లో పొరుగు రాష్ట్రాల కూలీలు

- **ఇతర రాష్ట్రాల వలస కార్మికులు మన దగ్గరకు..**
- **ఇక్కడి నుంచి మనవారు ఇతర దేశాలకు వలస**
- **తాజాగా బీహార్, బెంగాల్, ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన కూలీలు**

వేల్పూర్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో విభిన్నమైన పరిస్థితి నెల కొంది. ఇక్కడి వారు ఉపాధి వెతుక్కుంటూ గల్ఫ్ దేశాలతో పాటు ఇజ్రాయిల్, సింగ పూర్, మలేషియా, కెనాడ మాల్టా, మాల్‌దీవ్, ఇతరాత్ర దేశాలకు వలస వెళ్తున్నారు. ఇక్కడ వ్యవసాయ పనులు చేయడానికి పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే వలస కార్మికులకు మన రైతులు ఆహ్వానం పలుకుతున్నారు. వరినాట్లు వేయడం, వరిధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన హమాలీ పనులు చేయడం, పసుపు తవ్వకాలు, ఉడికించడం వంటి పనుల కోసం పొరుగు రాష్ట్రాల నుంచి కూలీలు ప్రతీ సీజన్‌లో వలస వస్తున్నారు. బీహార్, ఉత్తరాఖండ్, బెంగాల్, చత్తీస్‌ఘడ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రల నుంచి వలస విపరీతంగా కొనసాగిస్తున్నారు. అలాగే ఇంటి నిర్మాణ పనులు, వంతెనలు, చిన్న, పెద్ద ప్రాజెక్టుల పనుల కోసం ఆంధ్రప్రదేష్, ఒరిస్సా, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి వలస కార్మికులు వస్తున్నారు. ప్రస్తుతం వరినాట్ల సీజన్‌లో ఉత్తరాఖండ్, బిహార్‌ల నుంచి వలస కార్మికులు వందలాది మంది వచ్చారు. వరి నారు (తూకం) తీయడంతో పాటు ఒక ఎకరం వరి నాట్లు వేస్తే రూ.4500 చొప్పున కూలీలకు కూలీ చెల్లిస్తున్నారు. రోజుకు ఉత్తరఖండ్, బీహార్ కూలీలు నాలుగు నుంచి ఐదు ఎకరాల వరకు వరినాట్లు వేస్తున్నారు. గతంలో గల్ఫ్ వెళ్లేవారే కాకుండా తాజాగా అనేక మంది విద్యవంతులైన యువకులు అమెరికా, ఆస్ట్రేలియ, ఇంగ్లాండ్, జర్మని, లాండన్, కెనడా ఇతరాత్ర దేశాలకు ఉపాధి పొందడానికి వెళ్తున్న వారి సంఖ్య ప్రతీయేటా పెరుగుతూ వస్తుంది. ఇదే తంతు కొనసాగితే గల్ఫ్, ఇతర దేశాలకు వెళ్లేందుకు వీసాల కోసం ప్రయత్నించే వారి సంఖ్య మరింత పెరగనుంది.



పొలంలో ట్రాక్టర్‌తో దుక్కి దున్నుతున్న రైతు

తీరిన కూలీల కొరత



ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం ఇక్కడికి వలస వచ్చిన కూలీలతో వ్యవసాయం కూలీల కొరత తీరింది. ఇతర రాష్ట్రాల నుంచి వసల రాకుంటే ఇక్కడి కూలీలకు డిమాండ్‌తో పాటు కూలీ రేట్లు చాలా పెరిగేవి. బీహర్, బెంగాల్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి కూలీల రావడం వల్ల కూలీ రేట్లు తగ్గడంతో పాటు ఇక్కడి కూలీలకు డిమాండ్ తగ్గింది. ఇతర రాష్ట్రాల కూలీలు వరినాట్లు వేయడం వల్ల పంట దిగుబడి కూడా ఎక్కువ వస్తుంది.

● రామన్నగారి చిన్న గంగారాం (రాయుడు), రైతు, జాన్కంపేట్



జాన్కంపేట్‌లో వరి నాట్లు వేస్తున్న బీహార్ రాష్ట్ర కూలీలు



వరి నారు తీస్తున్న బీహార్ రాష్ట్ర కూలీలు

బీఆర్‌ఎస్ హయాంలోనే క్రైమ్ రేట్ పెరిగింది : షబ్బీర్ అలీ



నిజామాబాద్ అర్బన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): లిక్కర్ దందా చేసి ప్రజలను తాగుబోతులుగా మార్చి క్రైమ్ రేట్ పెంచిన ఘనత ఎమ్మెల్సీ కవితదని, ఇంకా సిగ్గు లేకుండా కాంగ్రెస్ హయాంలో శాంతి భద్రతలు తగ్గుతున్నాయని మాట్లాడటం సరికాదని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జైలుకు వెళ్లి వచ్చిన నాయకులు క్రైమ్ రేటు పెరిగిందని మీడియా సమావేశం పెట్టి చెప్పడంపై ఆయన ఎద్దేవా చేశారు. సీఎంతో ప్రత్యేకంగా మాట్లాడి నిజామాబాద్ నగర అభివృద్ధికి టీయుఎఫ్ఐడిటి ద్వారా రూ.60 కోట్ల నిధులు మంజూరు చేయించామని తెలిపారు. బీఆర్‌ఎస్ హయాంలో నగర అభివృద్ధి జరగలేదని కానీ గుట్కా వ్యాపారం, ఇసుక దందా, బియ్యం అక్రమ రవాణా మాత్రం బీఆర్‌ఎస్ నాయకులు యథేచ్ఛగా చేశారని అన్నారు. నగరానికి విడుదలైన 60 కోట్ల నిధులతో 60 డివి జన్‌లలో అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, కల్వర్టుల నిర్మాణం పూర్తవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలో 55వేల ఉద్యోగాలు ఇచ్చిందని మరో 50వేల ఉద్యోగాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. బీజేపీ నాయకులు మాటలు చెబుతున్నారు కానీ అభివృద్ధి చేయడం లేదని ప్రధాన మోదీ సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో జవాబు చెప్పాలన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిందని కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు. సంక్రాంతికి రైతుభరోసా ఇస్తామన్నారు. ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని ఆయన అన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన



మోపాల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఆర్టీఏ అధికారులు

మోపాల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మోపాల్ మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ బాలుర వసతిగృహంలో బుధవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ దుర్గాప్రమీల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడపరాదని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర్‌రావు, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్, రాహుల్, శ్రీనివాస్, నిహంత్, వసతిగృహ సంక్షేమ అధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'ఏకసభ్య కమిషన్' రాక

నిజామాబాద్ అర్బన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్‌తో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ గురువారం ఉదయం 11గంటలకు సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం నిజామాబాద్‌లో ఉపవర్గీకరణ, వివరణాత్మక అధ్యయనం కోసం విచ్చేస్తుందని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డిలతో కూడిన ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ కులానికి చెందిన వారు హాజరై ఏకసభ్య కమీషన్‌కు దరఖాస్తులు సమర్పించవచ్చని సూచించారు. ఎస్సీ కులానికి చెందిన ప్రజాప్రతినిధులు, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వైద్యులు, షెడ్యూల్ కుల సంఘాల నాయకులు, ఇతర ఉద్యోగులు, ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ కులానికి చెందిన అన్ని వర్గాలు హాజరై ఏకసభ్య కమిషన్‌కు తమ తమ వినతులు అందజేయాలని కలెక్టర్ కోరారు. కమిషన్‌కు నిర్ణీత నమూనాలో సమర్పించాల్సిన దరఖాస్తు ఫారములు నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ సహాయ షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

26వ రోజుకు సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె

నిజామాబాద్ అర్బన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులు చేస్తున్న సమ్మె బుధవారం 26వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజు, భూపేందర్‌లు మాట్లాడుతూ.. తమ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం చిన్న చూపుచూస్తుందన్నారు. చర్చలకు పిలిచి ఆర్థికపరమైన అంశాలపై స్పష్టత ఇవ్వకపోవడంపై ఉద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమను క్రమబద్ధీకరించాలని కోరారు. బుధవారం నిరవధిక సమ్మెకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, హరికృష్ణ, గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు భూపతి, అశోక్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సత్యానంద్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, గంగాధర్, వెంకటరమణ, తదితరులు సంఘీభావం తెలిపారు.

నగర అభివృద్ధికి రూ.60 కోట్ల నిధులు

ఎమ్మెల్సీ కవిత బీఆర్‌ఎస్ హయాంలో నిధులు తేలేదు

ఎంపీ అర్వింద్ మాటలకే పరిమితం : నుడా చైర్మన్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కేశవేణు

నిజామాబాద్ అర్బన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ నగర అభివృద్ధికి 60 కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని నుడా చైర్మన్ కేశవేణు అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఈ నిధులను అన్ని డివిజన్‌లలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం మంజూరు చేశారని తెలిపారు. నిధులు మంజూరు చేసిన సీఎంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అమృత్ స్కీమ్ కింద కేంద్ర ప్రభుత్వం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కోసం 400 కోట్లను మంజూరు చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 80 శాతం వరకు నెరవేర్చామన్నారు. నిజామాబాద్‌కు చుట్టపు చూపుగా వచ్చిన ఎమ్మెల్సీ కవిత అర్బన్ అభివృద్ధి జరగలేదని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఆమె ఎంపీగా ఉన్నప్పుడు ఏ ఒక్క కార్యక్రమం కూడా చేపట్టలేదన్నారు. సీఎం కూతురుగా హోదాను అనుభవించిందే తప్ప.. నగర ప్రజల గురించి పట్టించుకోలేదన్నారు. బీఆర్‌ఎస్ హయాంలోనే నిజాంషుగర్ ఫ్యాక్టరీ మూతపడిందన్నారు. ఎంపీగా ఉన్న ఆ ఫ్యాక్టరీని పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ హయాంలో ఫ్యాక్టరీని తిరిగి పునరుద్ధరిస్తున్నామని ఆయన తెలిపారు. నిజామాబాద్ ఎంపీ అర్వింద్ తనకు ప్రధాని దగ్గరేనని చెపుతున్నా పార్లమెంట్ అభివృద్ధి కోసం నిధులు తీసుకురాలేదని ఆయన ఆరోపించారు. కేవలం మాటలు పలకడానికే ఎంపీ సరిపోతున్నారని ఆయన విమర్శించారు. ప్రజల కోసం కేంద్ర నుంచి నిధులు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ అబద్ధపు మాటలు మాట్లాడితే మహిళా కాంగ్రెస్ నాయకులు తరిమికొడతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు జావిద్ అక్రమ్, కార్పొరేటర్లు ఖుద్దూస్, రోహిత్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్‌గౌడ్, బీసీసెల్ నగర అధ్యక్షుడు నాగరాజు, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు వినయ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశమహేష్, లవంగ ప్రమోద్, మహిళా నాయకులు పద్మ, అపర్ణ, శుభం, అయూబ్, మహేందర్, సాయికుమార్, హరుల్‌ఖాన్, వలీ, ఖుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో నూతన సంవత్సర పూజలు



స్నేహ సొసైటీలో కేక్ కట్ చేస్తున్న నోముల రామచంద్రారెడ్డి

మోపాల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం 2025 సందర్భంగా బుధవారం ఆలయాలన్నీ కిటకిటలాడాయి. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని భక్తులు ఉదయం ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామంలో ఉన్న ఇందూరు తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయం, బోర్గాం(పి) గ్రామంలో ఉన్న సుబ్రహ్మణ్యస్వామి ఆలయం, మాధవనగర్ సాయిబాబా ఆలయం, తదితర ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు.

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) వెంకటేశ్వర ఆలయం, డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం, ఏడో పోలీస్ బెటాలియన్, ఆంజనేయ స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. 2024కు వీడ్కోలు పలుకుతూ 2025 సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ ఏడాది అన్ని శుభాలు జరగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మారం క్యాథలిక్ చర్చిలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

నిజామాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని మారుతీనగర్‌లోగల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో బుధవారం నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ప్రముఖ ఎస్‌ఆర్‌ఐ రామ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు నోము ల రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దివ్యాంగ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి, కార్యదర్శి సిద్ధయ్య, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, కిరణ్మయి, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన వేడుకలు..

ఖిల్లా: జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు మంగళవారం ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం నుంచే పోలీసు శాఖ భారీ బందోబస్త్ నిర్వహించింది. ఇన్‌చార్జీ పోలీసు కమిషనర్ సింధూశర్మ ఆదేశాల మేరకు అదనపు డీసీపీ(అడ్మిన్)జి.బస్వారెడ్డి నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్లు రఘుపతి, శ్రీశైలం, శ్రీనివాస్‌రాజు, ప్రసాద్, శ్రీనివాస్‌ల పర్యవేక్షణలో బుధవారం తెల్లవారు వరకు భారీ బందోబస్త్ నిర్వహించారు. పోలీసుల నిబంధనల ప్రకారం వ్యాపారులు సకాలంలో తమ దుకాణాలను మూసివేయడం కనిపించింది. పోలీసులు రాత్రి 12గంటల నుంచి నగరంలో వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. జిల్లా కేంద్రానికి ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనదారులను తనిఖీ చేశారు. నగరంలోని వినాయక్‌నగర్, కంఠేశ్వర్‌బైపాస్, వర్నిచౌరస్తా, నెహ్రూపార్క్, అర్సపల్లి, పులాంగ్‌చౌరస్తా ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది ప్రతి వాహనాన్ని పరిశీలించారు. మద్యం తాగి వాహనాలను నడిపిన వారిని గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. గతంలో కంటే ఈ ఏడాది మద్యం తాగి వాహనాలు నడిపిన వారి సంఖ్య కూడా తక్కువగానే ఉంది. ట్రాఫిక్ సిబ్బంది వాహనాల తనిఖీల్లో సుమారు 40వరకు మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులు నమోదు చేశారు. ఈ బందోబస్త్‌లో ఆయా పోలీసు స్టేషన్ల ఎస్ఐలు యాసిర్‌అరాఫత్, హరిబాబు, శ్రీకాంత్, గంగాధర్, వెంకట్‌రావ్, మొగలయ్య, రహ్మతుల్లా, ఏఎస్ఐలు, మహిళ సిబ్బంది, ప్రత్యేక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో వేడెక్కుతున్న రాజకీయం

(ఐదో పేజీ తరువాయి)

పాల్గొనే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నారు. మూడు పార్టీల నేతలు స్థానిక సంస్థల ఎజెండాగా పోటాపోటీగా కార్యక్రమాలను చేపడుతున్నారు.

పదేళ్లుగా కాంగ్రెస్‌కు దక్కని ప్రాధాన్యం

జిల్లాలోని గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లో పదేళ్లుగా అధికార కాంగ్రెస్‌కు బలం లేకపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి తగిన ప్రాధాన్యం దక్కలేదు. రాష్ట్రంలో అధికారంలో ఉండటం వల్ల పంచాయతీల నుంచి జడ్పీ వరకు ఈ దఫా ఎక్కువ సీట్లను గెలుచుకునేందుకు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ప్రచారం చేయడంతో పాటు రుణమాఫీ, రైతుభరోసాతో పాటు మహాలక్ష్మి పథకం కలిసి వస్తుందని అంచనా వేస్తున్నారు. జిల్లాకు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు కార్పొరేషన్ చైర్మన్లు, డీసీసీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి రుణమాఫీతో పాటు రైతుభరోసా పూర్తి చేసి సర్పంచ్ ఎన్నికలు పార్టీ రహితంగా జరిగిన తమ మద్దతు దారులను గెలిపించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మండల పరిషత్, జడ్పీలో కూడా కీలకమైన స్థానాలను పొందే విధంగా కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్‌ఎస్ కార్యక్రమాలు

గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల తర్వాత కొంత కాలంగా కార్యక్రమాలకు దూరంగా ఉన్న బీఆర్‌ఎస్ నేతలు జరిగిన నెలరోజులుగా మళ్లీ కార్యక్రమాలను ఉధృతం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలే ఎజెండాగా కార్యక్రమాలను చేపడుతున్నారు. ప్రతీ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్యేలు, కీలక నేతలు పాల్గొనే విధంగా చూస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను నిర్వహిస్తూ హామీలు అమలు చేయడం లేదని ఆరోపిస్తున్నారు. జిల్లాలో రెండు రోజుల పాటు జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ కవిత పాల్గొనడంతో అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు. స్థానిక సంస్థల్లో కీలకమైన పదవులను చేపడితే తమకు ఇబ్బంది ఉండదని క్యాడర్ వచ్చే ఎన్నికల వరకు పనిచేసే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ రాజ్యసభ సభ్యులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

మెజార్టీ సీట్లను సాధించుకునేందుకు బీజేపీ ప్రయత్నాలు

గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కీలకమైన స్థానాలను గెలిచిన బీజేపీ నేతలు ఈ దఫా మెజార్టీ సీట్లను స్థానిక సంస్థల్లో సాధించుకునే విధంగా ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. గ్రామ స్థాయి నుంచి క్యాడర్‌ను బలోపేతం చేయడంతో పాటు పూర్తిస్థాయిలో ముందుకు వెళ్లే విధంగా కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు ఇప్పటికే సభ్యత్వాన్ని పూర్తి చేసిన పార్టీ నేతలు గ్రామ, మండల కమిటీలను ఎన్నుకునేందుకు సిద్ధమవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యం సాధించేందుకు సిద్ధమవుతున్నారు. ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలతో పాటు లేని నియోజకవర్గాల్లో కూడా సర్పంచులతో పాటు ఎంపీటీసీలు, జడ్పీటీసీల స్థానాలను గెలుచుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు పార్టీ నేతలు పాల్గొనే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కీలకమైన మండలాలు, మేజర్ గ్రామ పంచాయతీలపై దృష్టిపెట్టి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ప్రధాన మూడు పార్టీల నేతలు కార్యక్రమాల జోరు పెంచడం వల్ల స్థానిక సంస్థల ఎన్నికల రాజకీయ వాతావరణం జిల్లాలో వేడెక్కుతోంది.

ఆసుపత్రుల్లో తనిఖీలు నిర్వహించాలి

సుభాష్‌నగర్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు ఆసుపత్రుల్లో అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి అనుమతులు లేని వాటిపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా కేంద్రంలో అనుమతులు లేకుండానే ఆసుపత్రులు నెలకొల్పుతున్నారని, ఆరోగ్య శాఖ తనిఖీలు చేయడం లేదన్నారు. పేద ప్రజలు జ్వరం వచ్చి ఆసుపత్రులకు వెళితే టెస్టులు, ఎక్స్‌రే, స్కానింగ్‌ల పేరుతో వేల రూపాయలు దోచుకుంటున్నారని అన్నారు. గతంలో ఓ స్కానింగ్ సెంటర్‌లో జరిగిన ఆకృత్యాలపై చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. సమావేశంలో రాములు, రాధా బాలాజీ, రఫీక్, కిషన్, సయ్యద్ ఇర్ఫాన్, సయ్యద్ రఫీయుద్దీన్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రెజ్లింగ్‌లో విద్యార్థినికి గోల్డ్ మెడల్

మోపాల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో మండలంలోని మంచిప్పకు చెందిన విద్యార్థిని రోజా గోల్డ్ మెడల్ సాధించింది. హన్మకొండలో జరుగుతున్న సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలలో బాదావత్ రోజా 46 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. కోచ్ దేవేందర్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు విద్యార్థినిని అభినందించారు.

హమాలీ కార్మికుల సమ్మె

డిచ్‌పల్లి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సివిల్ సప్లయిస్ హమాలీ యూనియన్ బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. వేతనల ఒప్పంద జీవోను విడుదల చేయాలని క్వింటాల్‌కు రూ.26 నుంచి రూ.29 పెరిగిన రేట్లను ఏడాది నుంచి ఏరియస్‌తో కలిపి అందజేయలన్నారు. హమాలీలకు, స్వీపర్‌లకు 10లక్షలబీమా సౌకర్యం కల్పించాలని కోరారు.

ఘనంగా కల్పతరువు దినోత్సవం

నిజామాబాద్ కల్చరల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ప్రతియేటా జనవరి 1న నిర్వహించే కల్పతరువు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. నగరంలోని శివాజీనగర్‌లో వివేకానంద సభ్యులు పరమహంస రామకృష్ణ, శారదామాతా, వివేకానందులకు ప్రత్యేక పూజలు జరిపారు. రామకృష్ణ రచించిన భజనలు, కీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో సముద్రాల మధుసూదనాచార్య, శ్రీనివాసాచార్య, మధురశ్రీత, అర్జున్, గిరీష్, తదితరులు పాల్గొన్నారు.

నూతన నియామకం

నిజామాబాద్ కల్చరల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): సామాజిక రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జిల్లాకు చెందిన కవి, రచయిత ప్రేమ్‌లాల్ ఎన్నికయ్యారు. రాష్ట్ర సంఘ సభ్యులు ఈ మేరకు బుధవారం ప్రకటించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రేమ్‌లాల్ ఎంపిక కావడం పట్ల రచయితల సంఘం సభ్యులు, కవులు, సాహితీవేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఎల్‌డీఎం

డిచ్‌పల్లి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి బెటాలియన్ పక్కన గల ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను బుధవారం ఎల్‌డీఎం (లీడ్ బ్యాంక్ మేనేజర్) అశోక్ చౌహాన్ బుధవారం సందర్శించారు. బ్యాంకు ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత శిక్షణపై తెలుసుకున్నారు.

బీసీ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

డిచ్‌పల్లి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం తెలంగాణ వర్సిటీలో బీసీ విద్యార్థి సంఘాల నాయకులు పోస్టర్లను ఆవిష్కరించారు. 3న ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో బీసీల సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

సీఎంను కలిసిన పోచారం శ్రీనివాస్‌రెడ్డి



సీఎంతో మాట్లాడుతున్న పోచారం

నిజామాబాద్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు, బాన్సువాడ శాసనసభ్యుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ షెట్కర్ మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసానికివెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

కేటీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే బిగాల

సుభాష్‌నగర్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌ను అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో కేటీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

డిచ్‌పల్లి: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఆదిలాబాద్ జిల్లా బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ బుధవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు వీజీ గౌడ్ పుష్పగుచ్ఛం అందజేశారు.

సీఎం కప్ రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలో విజేతగా రామడుగు యువకుడు

సిరికొండ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): సీఎం కప్ రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలలో మండలంలోని రామడుగు యువకుడు బాకారం రాహుల్ విజేతగా నిలిచాడు. ఫైనల్ పోటీలో ఖమ్మం యువకుడు శివసాయిపై రాహుల్ విజయం సాధించారు. ఖమ్మం జిల్లా ఉన్నతాధికారుల చేతుల మీదుగా షీల్డును అందుకున్నారు. జిల్లా పేరును నిలబెట్టిన రాహుల్‌ను పలువురు క్రీడాకారులు, గ్రామస్థులు అభినందించారు.

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.160	రూ.275	రూ. 295
వెన్‌కాబ్(కిలో)	రూ.165	రూ.280	రూ. 300

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.79200	రూ.73000	రూ.910

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : పుష్ప-2 (10.20, 2.45)
: మార్కో (7.10)
: ముఫాసా (ఇంగ్లీష్ 3డి) (10.15)
స్క్రీన్-2 : ముఫాసా (తెలుగు 3డి) (10.55, 1.45, 7.30)
: కార్వెన్ ది హంటర్ (ఇంగ్లీష్) (4.35)
: పుష్ప-2 (10.20)
స్క్రీన్-3 : బేబిజాన్ (హిందీ) (10.40, 10.40)
: పుష్ప-2 (హిందీ) (2.10)
: పుష్ప-2 (తెలుగు) (6.15)
స్క్రీన్-4 : కార్వెన్ ది హంటర్ (తెలుగు) (11.00, 7.55)
: మార్కో (1.55, 10.50) : మ్యాక్స్ (5.00)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : మ్యాక్స్ (10.20, 10.40)
: సై (12.55)
: మార్కో (4.05)
: పుష్ప-2 (6.55)
స్క్రీన్-2 : ముఫాసా (10.35)
: మ్యాక్స్ (1.05)
: పుష్ప-2 (3.45)
: మార్కో (7.40, 10.35)
స్క్రీన్-3 : పుష్ప-2 (1.05, 9.50)
: ముఫాసా (తెలుగు 3డి) (5.00, 7.25)

దేవి : మార్కో (11.00, 2.00, 6.00, 9.00)
నటరాజ్ : మ్యాక్స్ (2.00, 9.00)
: కార్వెన్ ది హంటర్ (11.00, 6.00)
విజయ్ : పుష్ప-2 (10.00, 2.00, 6.00, 10.00)
లలితామహాల్: యుఐ (11.00, 2.00, 6.00, 9.00)

- నిజామాబాద్ అర్బన్